# కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించడం ఖాయం : ఎపి జితెందర్‌రెడ్డి

## అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయల పథకాన్ని వర్తింపజేయాలి జిల్లా కేంద్రంలో భారీ ధర్నా


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో డబుల్‌బెడ్ రూంల గురించి నిరసన, ధర్నా కార్యక్రమం, అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన 3 లక్షల రూపాయలను అర్హులైన నిరుపేదలందరికి అందజేయాలనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లా కేంద్రంలో భారీ ఎత్తునధర్నా నిర్వహించి, కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎపి జితెందర్‌రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతి ఒక్కరికి ఇస్తామని చెప్పి మోసం చేశారు. అదేవిధంగా స్థలం ఉన్న నిరుపేద ప్రజలకు మూడు లక్షల రూపాయలను అందిస్తామని చెప్పి అబద్దపు వాగ్దానాలను ప్రకటించి నేడు తెలంగాణ ప్రజలను విస్మయానికి గురి చేశారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలు కెసిఆర్ నిరంకుశ ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతారని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులైన ప్రతి నిరుపేద వ్యక్తికి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను నయవంచన గురించి చేసిన ఈకెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత నరేంద్రమోడీ ప్రభుత్వానిది అని హామీఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు నాగూరావు నామోజీ, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రతంగ్‌పాండురెడ్డి, రాష్ట్ర నాయకులు అశ్వద్ధామరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.భాస్కర్, ప్రభాకర్‌వర్ధన్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి శ్యాంసుందర్‌గౌడ్, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు ఎం. భరత్, నర్వ మండల అధ్యక్షులు మాదిరెడ్డి రవిందర్‌రెడ్డి, ఉట్కూర్ మండల అధ్యక్షులు రమేష్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగూరావు నామాజీ

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# ఆల హ్యాట్రిక్ కొట్టేనా..?




- రాజకీయ అరంగేట్రం
- చేస్తున్న బాలన్న, రిటైర్డ్ డీఎస్పీ కిషన్లు
- బిజెపి, కాంగ్రెస్‌లలో తప్పని రెబల్స్ బెడద
- దేవరకద్రలో త్రిముఖ పోటీ అంతు పట్టని ఓటరు నాడి
- రంజుగా మారనున్న దేవరకద్ర రాజకీయం

**భూత్పూర్,జూలై 24 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో నూతనంగా ఏర్పడిన దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.మహబూబ్‌నగర్‌జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో దేవరకద్ర కేంద్ర బిందువుగా మారిందనే చెప్పాలి. ఇక్కడ ము ఖ్యంగా ముక్కోణపు పోటీ ఉంది. ఇంతవరకు రెండు దఫాలుగా జరిగిన రెండు సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్తుత బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. రెండుమార్లు ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎన్నికై మళ్లీ గెలిచి హ్యాట్రిక్‌సాధించేందుకు తనవంతు కృషిచేస్తున్నారు.ప్రభుత్వం ద్వారా మంజూరైన పథకాలతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డబుల్ బెడ్ ఇళ్లు,ఆసరా పింఛన్లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే ఆల కొంతవరకు సఫలుడయ్యాడని చెప్పవచ్చు. రెండుమార్లు ఎమ్మెల్యేగా అలుపెరగని శ్రమతో ప్రజలైన ఓటర్ల అభిమానాన్ని చూరగొని ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో దేవరకద్రలో గట్టిపోటీ నెలకొంది. బిజెపి నుంచి డోకూర్, ఎగ్గనిలు ప్రధానంగా పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి డిసిసి అధ్యక్షుడు జి.మదుసూదన్‌రెడ్డి (జిఎంఆర్), కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఒకరిని మించి మరొకరు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది.ఇదేపార్టీ నుంచి మరోనూతన అభ్యర్థి కొండా ప్రశాంత్‌రెడ్డి తెరపైకి వస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ నియోజ కవర్గం నుంచి మరో రెండు కొత్తముఖాలు అసెంబ్లీ స్థానానికి బరిలో ఉంటున్నట్లు తెలుస్తోంది.కాగా అధికారపార్టీ ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పోటీయే లేదని తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల 2014లో ,2018లో భారీ మెజార్టీతో విజయం సాధించారు.నియోజకవర్గంలోని ఐదుమండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఎమ్మెల్యే ఆల ఓటర్లను ఆకర్షించడంలో తనవంతు పాత్ర పోషి స్తున్నారని చెప్పవచ్చు. నియోజకవర్గంలోని భూత్పూర్, అడ్డాకుల,కొత్తకోట, మదనాపురం, సిసి కుంట, దేవరకద్రలలో తన ప్రాభవాన్ని నిలిపేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక బిజెపి నుంచి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి మొదట్నుంచి పార్టీ అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ పార్టీ నుంచి మంచి మార్కులు కొట్టేస్తూ పార్టీ అభ్యర్థిగా తన బెర్త్‌ను ఇంచుమించు ఖాయం చేసుకున్నట్లు తెలిసింది. గడిచిన ఎన్నికల్లో పార్టీ తరపున పోటీచేసి ఎంతో కొంత ఓటు బ్యాంకును సంపాదించి అధికార పార్టీకి దోకూరు గట్టి పోటీనిచ్చారు. సౌమ్యుడిగా డోకూర్ ఓటర్లలో కొంత అభిమానం పెంచుకున్నారనే చెప్పాలి. నియోజకవర్గంలోని సిసికుంట, దేవరకద్ర రెండు మండలాల్లో బిజెపికి కొంత ఓట్ల బ్యాంకు పదిలపర్చుకున్నారని రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పార్టీలో టికెట్ ఆశించే మరోవ్యక్తి ఎగ్గని నర్సింహులు కూడా తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. రియల్టర్‌గా మంచి పలుకుబడి ఉన్న ఎగ్గని వైపు బిజెపి మొగ్గు చూపితే టికెట్‌ను ఆశించే దోకూర్‌ను పాలమూరు ఎంపి బరిలో నిలుపొచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. కాగా ఇదే అసెంబ్లీ స్థానం నుంచి టికెట్‌ను ఆశించే వారిలో ఇటీవల రాజకీయ ఆరంగేట్రమ్ చేసిన బాలన్న కూడా తనవంతు కృషిగా గట్టిగానే ప్రయత్నాలు సాగిస్తున్నారనే చెప్పాలి. ఇదేస్థానం నుంచి పోటీలో మరోకొత్త ముఖం కిసాన్‌మోర్చా రాష్ట్రనాయకుడు సుదర్శన్‌రెడ్డి కూడా టికెట్‌ను పొందేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. బిజెపి నుండి ఈ అసెంబ్లీ స్థానం నుంచి నలుగురికి మించి పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ నుంచి కూడా ఇద్దరికి మించి పోటీ పడుతుందన్నారు. ముఖ్యంగా మొదట్నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ గడిచిన రెండు ఎన్నికల్లో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పార్టీ తరపున ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థిగా తనదైన శైలిలో ముద్రను వేసుకున్నారు. గడప గడపకు కాంగ్రెస్ అను నినాదంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పార్టీ అభ్యర్థిగా పలుకుబడి, పేరు తెచ్చుకున్నారు. ఇదే స్థానానికి డిసిసి అధ్యక్షుడిగా కొనసాగుతున్న జి.మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) మొదట్నుంచి ఈ నియోజకవర్గం నుంచే పోటీకి సుముఖత వ్యక్తం చేస్తుండడంతో కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి కేటాయిస్తారన్నది నిర్వివాదాంశమనే చెప్పాలి. జిఎంఆర్ తనసొంత నియోజకవర్గం కాబట్టి జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానంతో సన్నిహితంగా ఉంటూ దేవరకద్ర నియోజకవర్గం నుంచి పోటీ ఇంచుమించు ఖాయమని తెలుస్తోంది. జిఎంఆర్ కూడా ఇదే నియోజకవర్గానికి చెందిన వాడు కావడంతో తన పలుకుబడి ప్రాభవాన్ని చూపించడలో కొంతవరకు సఫలీకృతుడయ్యాడని చెబుతున్నారు. ఇటీవల పార్టీ జాతీయనేత రాహుల్‌గాంధి భారత్ జోడో పేరిట కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు నిర్వహించిన యాత్ర మహబూబ్‌నగర్ రాహుల్‌తో జీఎంఆర్ సన్నిహితంగా ఉంటూ మంచి మార్కులు కొట్టాడని పలువురు భావిస్తున్నారు. ఇక ఇదే నియోజకవర్గం నుంచి మరో కొత్తముఖం రిటైర్డ్ డీఎస్పీ కిషన్ రాజకీయాలలో అడుగు పెట్టేందుకు, రాజకీయ రంగ ప్రవేశం చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా మహబూబ్‌నగర్ జిల్లాలో దేవరకద్ర అసెంబ్లీ స్థానం ఓ ప్రత్యేకతను సంతరించుకుందని చెప్పక తప్పదు.

### గొలుసుకట్టు కాలువలు ఇలా..

# చెరువులు నిండేది ఎలా..!


గొలుసుకట్టు కాలువలకు గండ్లు ఏర్పడి వృధాగా పోతున్న సాగునీరు


ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, జమ్ముతో ముందుకు వెళ్లని సాగునీరు

- మరమ్మతులకు నోచుకోని కాలువలు
- పలుచోట్ల కాలువలకు గండ్లు
- జమ్ముతో నీళ్లు ముందుకు వెళ్లని వైనం

**చిన్నచింతకుంట,జూలై 24 ప్రభాతవార్త :** చెరువులు నింపేందుకు గొలుసుకట్టు కాలువలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతులు చేపట్టింది. కానీ నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా గొలుసుకట్టు కాలువల్లో పిచ్చిమొక్కలు, జమ్మూతో నిండిపోవడంతో సాగునీరు ముందుకు వెళ్లక కాలువలు గండ్లు ఏర్పడుతున్నాయని రతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వడ్డెమాన్ సమీపంలో గల కద్లాల్ నుంచి గొలుసుకట్టు కాలువల ద్వారా చిన్నచింతకుంటలోని పెద్దచెరువుకు మద్దూరు, అల్లిపూర్ చెరువులను నింపుతారు కాని గొలుసుకట్టు కాలువలు, ముళ్లపొదలు జమ్ముతో నిండిపోగా సాగునీరు ముందుకు వెళ్లక గండ్లు ఏర్పడి వ్యవసాయ పొలాల్లో వరద నీరుతో నిండిపోతున్నాయి. తాజాగా నాలుగైదు రోజులుగా ముసురు వర్షాల కారణంగా గొలుసుకట్టు కాలువలకు వరదనీటిని విడుదల చేయగా కాల్వల నిండుగా పారడంతో వడ్డెమాన్ సమీపంలో గల గొలుసుకట్టు కాలువ కట్టకింద గండి ఏర్పడి వ్యవసాయ పొలాల్లోకి వరద నీరు వృధాగా వెళుతుంది. ఏదాలాపూర్ గ్రామ సమీపంలో గొలుసుకట్టు కాలువలో పిచ్చి మొక్కలు జమ్ము ఏపుగా పెరగడంతో వరద నీరు ముందుకు వెళ్లలేక గండి ఏర్పడి పక్కనే ఉన్న వ్యవసాయ పొలం వరద నీటితో నిండింది. కొద్దిపాటి వర్షానికి కాలువల్లో సాగునీరు ముందుకు పారక చెరువులు ఎలా నిండుతాయని రైతులు నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు గొలుసుకట్టు కాలువలను మరమ్మతులు చేపట్టి చెరువులను నింపాలని, రాబోయే రోజుల్లో భారీ వర్షాలకు కాలువల గండ్లు ఏర్పడి పంట పొలాల్లోకి నీరు చేరుకునే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరగాలి: ఎస్పీ నరసింహ


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ నరసింహా

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 24, ప్రభాతవార్త :** వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ నరసింహ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి వివిధ సమస్యలతో 15మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సాధ్యమైనంతర వరకు మండల పోలీస్ స్టేషన్లలోనే ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులకు సంబంధించి ఆయా స్టేషన్ల పరిధిలోని ఎస్సైలతో ఎస్పీ మాట్లాడారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు తప్పనిసరి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై, చట్టవ్యతిరేఖ కార్యకలాపాలు సాగించేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి..

**వైఎస్ఆర్ చౌక్ వద్ద ధర్నాలో డికె అరుణ**


ధర్నాలో పాల్గొని మాట్లాడుతన్న డికె అరుణ

**గద్వాల ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్‌తో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికెఅరుణ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ చౌక్‌వద్ద ధర్నా కార్యక్రమంలో డికె అరుణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలకు ఇచ్చిన ఇండ్ల పట్టాలను బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కొని ఇంతవరకు ఇవ్వలేదని వీలైన త్వరలో పేద ప్రజల ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఖాళీ స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తామని ఇవ్వలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పేదరికాన్ని, పేద ప్రజల అవసరాలను అడ్డు పెట్టుకుని మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో డిప్‌లు వేసి కొన్నిచోట బిఆర్ఎస్ కార్యకర్తలకే డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేశారని ఆరోపించారు. పేద ప్రజలకు మోసం చేస్తూ బాధ్యతగా అమలు చేయాల్సి న హామీలను తుంగలో తొక్కి మోసం చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా నాసిరకంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మాణం చేస్తున్నారు.కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఆమె పరిశీలించారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ చేతకాని ప్రభుత్వంగా నిరూపించుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అణిచివేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కెసిఆర్‌కు బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

**ఫిర్యాదు పరిష్కారంపై ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయండి:జిల్లా కలెక్టర్**


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 24 ప్రభాతవార్త :** ప్రతివారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారులు సమర్పించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆయన సంబంధిత తహసిల్దార్‌లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా ఫిర్యాదులపై మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.కొన్నిఫిర్యాదుల పరిష్కారానికి మండలాల తహసిల్దార్‌ల ను కలవాల్సిందిగా కోరారు.ఈసందర్బంగా జిల్లాఅధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని దాని వల్ల ఫిర్యాదుదారుకు మేలు కలుగు తుందని తెలిపారు.ముఖ్యంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఫిర్యాదు దారుకు ఫిర్యాదు పరిష్కారం అయింది లేనిది స్పష్టంగా తెలియజేయాల్సి న అవసరం ఉం దన్నారు. మండల స్థాయిలో ఫిర్యాదులను సాధ్యమైనంత వరకు అక్కడే పరిష్కరించేం దుకు చర్యలు తీసుకోవాలని, వారి పరిదిలో సాధ్యం కానివి మాత్రమే జిల్లా స్థాయికి పం పించాలని ఆయన సూచించారు. జిల్లా అధికారులు సైతం ప్రజావాణి ఫిర్యాదులకు అత్యం త ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, ఆర్డీఓ అనిల్‌కుమార్, డిఆర్‌డిఓ యాదయ్య, డిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం నిరుపేదలకు వరం...

- మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి
- 225 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి


లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:**కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరంతరం కొనసాగిస్తున్న కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సంబంధించి 225 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను, అదే విధంగా 111 మంది లబ్దిదారులకు రూ.65లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1,00,116వేల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేపడుతా మన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. మహిళల రక్షణ కోసం షీటీం, గర్బిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యం కోసం కేసీఆర్ కిట్స్, న్యూట్రిషిన్ కిట్స్ లాంటి పథకాలను ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర జక్క రఘునందన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 24 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని 9ఏళ్ల క్రితానికి ఇప్పటికి బేరీజు వేసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు. అన్ని వార్డుల్లో 100శాతం సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.రూ.35లక్షలతో జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డులోని క్రిస్టియన్ కాలనీలో సిసి డ్రైన్, 11వ వార్డులోని బొడ్రాయి వద్ద చేపట్టనున్న సిసి రోడ్డు, ఎనిమిదో వార్డు హౌసింగ్‌బోర్డులో ఉర్దూఘర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 9ఏళ్లలో పల్లెల్లో పట్టణాల్లో పారిశుద్యం మెరుగైందని,మౌలిక వసతులు కూడా పెరిగాయని చెప్పారు.గ్రామపంచాయతీలో మున్సిపాలిటీల్లో నిత్యం చెత్త సేకరణ,డంపింగ్‌యార్డు ఏర్పాటు,పల్లె ప్రగతి, పట్టణ ప్రగతివంటి కార్యక్రమాలతో పారిశుద్యం మెరుగైందన్నారు.అన్నివర్గాలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ప్రతి కుటుంబం ఏదో ఒక రూపంలో సర్కార్ నుంచి సంక్షేమ ఫలాలు పొందుతుందన్నారు. ప్రజలు గత 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గమనించాలని పనిచేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు జ్యోతి, లత, కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిశోర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ్, చైతన్యచౌహాన్, సుంకసారి రమేష్, నాయకులు పిట్టల మురళి, నాగిరెడ్డి, పాలాది రామ్మోహన్, హఫీజ్ ప్రీతం, బికెఆర్ పాల్గొన్నారు.


మంత్రి కెటిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

**ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు..** తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలను జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్‌చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. క్రిస్టియన్, ముస్లిం సోదరుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలకు రూ. లక్ష రూపాయల ఆర్థిక సాయంపై జడ్చర్ల మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెబుతూ శాలువా కప్పి తమ ఆనందాన్ని పంచుకున్నారు. బిఆర్ఎస్ హయాంలోనే మైనార్టీ అభివృద్ధి, సంక్షేమం జరిగిందని ఈ సందర్భంగా నాయకులు చెప్పారు.

## ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జులై 24 ప్రభాతవార్త :** ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి అంతకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఓటింగ్‌పై అవగాహన సంచార ప్రదర్శన..

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**


ఓటింగ్‌పై అవగాహన సంచార ప్రదర్శన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న

**గద్వాల ప్రతినిధి,జులై 24 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు పాత్ర ఎంతో కీలకమైనందున అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం ఉదయం ఐడిఓసి కార్యాలయం ఆవరణలో ఓటింగ్‌పై అవగాహనకు ఏర్పాటు చేసిన అవగాహన, సంచార ప్రదర్శన వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, త్వరలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లందరు తమ ఓటు హక్కును విని యోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఓటుహక్కుకు అధిక ప్రాధాన్యత ఉందని,ఓటుహక్కు నిర్భయంగా వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పిస్తోందని తెలిపారు. ఓటుహక్కు నమోదు అయింది,లేనిది గ్రామాల్లో అంగన్‌వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ సహాయకుల ద్వారా తెలుసుకోవాలని, ఓటు హక్కులేని వారు వెంటనే ఓటుహక్కుకు దరఖాస్తు చేయాలని తెలిపారు. 2023 అక్టోబర్ 01వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన వారంతా ఓటు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈవిఎంల పనితీరుపై అవగాహన కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఐడిఓసి, ఆర్డీఓ కార్యాలయంలో, నియోజకవర్గ కేంద్రాల తహసిల్దార్ కార్యాలయంలో అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఏ గ్రామానికి వెళుతున్నారో ముందు రోజు ఆ గ్రామంలో టామ్ టామ్ ద్వారా తెలపాలని ప్రజలు ఈ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవడంతో పాటు ఈవిఎం, వివి ప్యాట్‌ల పనితీరుపై అవగాహన, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వరలక్ష్మి, డిప్యూటి తహసిల్దార్ సత్యనారాయణ, సురేష్, సూపరింటెండెంట్ మదన్‌మోహన్, డిపిఆర్‌ఓ చెన్నమ్మ పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును అమలు చేయాలి...

**-గెస్ట్ లెక్చరర్స్‌ను విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి**



**కల్వకుర్తి, జూలై 24 ప్రభాతవార్త:**తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రకారం కొత్త నోటిఫికేషన్ రద్దు చేసి గత 10 ఏండ్లుగా పని చేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గెస్ట్ లెక్చరర్ల సంఘం నాయకులు సదానందంగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ధిక్కరణకు పాల్పడుతున్న ఇంటర బోర్డు కమిషన్ నవీన్ మిట్టల్ వ్యవహారంపై కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 1654 మంది అతిథి అభ్యర్థులకు సీఎంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. హైకోర్టు తీర్పును ఖచ్చితంగా అందరం గౌరవించాలని ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో గెస్ట్ లెక్చరర్లు భీమేష్, బాలరాజు, శ్రీనివాస్, భరత్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## వల్లభాపురంలో గడప గడపకు కమలం..



**వీపనగండ్ల, జూలై 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభాపురం గ్రామం, తాండలో నాగర్‌కర్నూలన జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సోమశిల సిద్దేశ్వర వంతెన జాతీయ రహదారి సాధకులు ఎల్లేని సుధాకర్‌రావు ఆదేశానుసారం భారతీయ జనతా పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు కమలం గుండె గుండెకు ఎల్లేని కార్యక్రమాన్ని నిర్వహించారు. నీతి నిజాయితీ నిబద్ధత కలిగి గొప్ప ఆశయంతో మన ప్రగతి కోరి వచ్చిన జాతీయ రహదారి సాధకులు మన ఎల్లేని సుధాకర్ రావుకు ఒక్క అవకాశం ఇచ్చి మన కొల్లాపూర్‌ను అన్ని రంగాల్లో సంపూర్ణ అభివృద్ధి కోసం బాటలు వేసుకుని దేశంలోనే అగ్రగామీగా నిలిపే మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరం భాగస్వాములం అవుదాం అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను ఆపాలి..

**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గొర్రెల పెంపకందారులు**



**అమరచింత, జూలై 24, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో సర్వే నంబర్ 650 ప్రభుత్వం గొర్రెల పెంపకం కోసం స్థలం కేటాయించారని అందులో గొర్రెలకు ప్రథమ చికిత్స కేంద్రం అప్పట్లో ప్రభుత్వం షెడ్యూల్ నిర్మించి గొర్రెలకు చికిత్స నిర్వహిస్తున్నారని అలాంటి స్థలంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే భవన నిర్మాణ పనులు ఆపాలని జిల్లా కలెక్టర్‌కు గొర్రెల పెంపకందారులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కె.రాజన్న మాట్లాడుతూ... పూర్వీకుల కాలం నుండి గొర్రెల పెంపకంకోసం ప్రభుత్వం భవనం కట్టి గొర్రెల చికిత్స కోసం ఏర్పాటు చేశారని, యాదవుల కమ్యూనిటీ భవనం కోసం ఎమ్మెల్యే భూమిపూజ చేయడం ఒక వర్గాన్ని అవమానపరచడమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జోక్యం చేసుకుని గొర్రెల పెంపకం దారుల కోసం షెడ్డు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపి, ఘు , చెన్నప్ప, విమలన్న, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందించిన నైపుణ్యతపై

## అవార్డు అందుకున్న ఉప్పునుంతల వాసి

**ఉప్పునుంతల, జూలై 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు చదువులో రాణించాలంటే నైపుణ్యాలను వివరిస్తూ సమాజంలో జరిగే మార్పులపై అవగాహన కల్పిస్తూ రాష్ట్రస్థాయిలో అవార్డు పొందారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల (బిసి కాలనీ) గ్రామానికి చెందిన మెడమోని మల్లేష్ ఈ ప్రాంతంలో ఎన్నో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు చదువులో రాణించాలంటే నైపుణ్యాలను వివరిస్తూ ఈ సమాజంలో జరిగే మార్పులపై అవగాహన కల్పించడం ద్వారా జీవితంలో ఎలా ఎదగాలని, ఎలా చదువుకో వాలని తయారు చేసుకున్న ప్రణాళికలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ఒకర కంగా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా తన క్లాసులు ఉంటాయని పేర్కొన్నారు. ఈనెల 22 నుంచి 23 వరకు జరిగిన సెమినార్‌లో మోటివేషనల్ స్పీకర్ లైఫ్ కోచ్ వేణుకళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.




## నూతన గ్రామ పంచాయతీ భవనాలు వెంటనే పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**




**నారాయణపేట ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఎంపిడిఓలు, ఏఈలతో సమావేశం నిర్వహించి జిల్లాలో నూతనంగా మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులు ఏ మేరకు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అలాగే హరితహారం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఖాళీ స్థలం ఉన్న ప్రాంతంలో మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఓలు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**మక్తల్, జూలై 24 ప్రభాతవార్త :** పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద నూతన సభ్యులు సేవా తత్పరులు లయన్ శరణప్ప కోడలు గీతా అంబ్రేష్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం లయన్స్ క్లబ్ మక్తల్ భీమా అధ్యక్షుడు బి. అంబదాస్‌రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తర్వాత సుమారు 500లకు మందికి అన్నదానం చేశారు. 2023,24 సంవత్సరానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొట్టమొదటి కార్యక్రమం స్వామిసేవలో నిర్వహించడం చాలా విశేషంగా ఉందని అధ్యక్షులవారు తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులతో సభ్యుల సహకారంతో ముందు ముందు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సెక్రటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్‌ప్రసాద్, రీజినల్ ఛైర్మన్ రమేష్ రావు, ఎంజెఎఫ్ ఎ.రవికుమార్, క్యాబినెట్ కోశాధికారి రూరల్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, కె.అనుగొండ శ్రీనివాసులు, సభ్యులు వీరేశం, కర్నిస్వామి, డివి చారి, రఘుప్రసన్నభట్, సత్యాంజనేయులు, ఎ.సత్యనారాయణ, సుకన్య శేఖర్, టి. నాగరాజ్, కాకులారం అశోక్, అంజిరెడ్డి, కట్టా వెంకటేష్, రవికుమార్‌గౌడ్, కుటుంబ సభ్యులు పారిజాత, అజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ రామకృష్ణను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**భూత్పూర్, జూలై 24 ప్రభాతవార్త:**భూత్పూర్ పీఎస్‌కు కొత్తగా వచ్చిన సిఐ రామకృష్ణను సోమవారం భూత్పూర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర మైనార్టీ టీ కార్యదర్శి మొహ్మద్ సాదిక్, నాయకులు గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్‌కుమార్ గౌడ్, హర్యానాయక్, అంజినాయక్, పవన్, సహదేవ పాల్గొన్నారు.

# మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులకు నిరసనగా శాంతి ర్యాలీ..

**మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చిలపై హింసాత్మకమైన దాడులకు**

**నిరసనగా సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే**

**గద్వాల ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలో పట్టణ ఐక్య క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, గద్వాల మండల పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు, క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**మణిపూర్ ఘటనను ఖండించిన జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు సరిత తిరుపతయ్య**

జోగులాంబ గద్వాల జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో క్రైస్తవ ఐక్యత వేదిక పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కూడా నేటికి మహిళలపై ఇలాంటి ఆఘయిత్యాలు జరగడం చాలా సిగ్గుచేటని ఆదివాసి అమ్మాయిలను వివస్త్రను చేసి నడిరోడ్డుపై నడిపించడం చాలా దారుణమైన సంఘటన జరగడం మన భారతదేశానికే అవమానం మణిపూర్ రాష్ట్రం చాలా చిన్న రాష్ట్రం. 30 లక్షల నుండి 40లక్షల మధ్యలో ఉండే జనాభా అంతా చిన్న రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాని బిజెపి ఇంకా దేశాన్ని పరిపాలించడం అనేది మన దౌర్భాగ్యం. మణిపూర్ సంఘటన నెల రోజులైనా ఖండించకపోవడం ప్రధాని చేతగానితనం, మనదేశ నాయకుడు మణిపూర్ సంఘటననే ఆపడం చేతగాని వ్యక్తి రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాడంట వినడానికి మనకెంత వెటకారంగా ఉంది. మణిపూర్ సంఘటన జరిగిన అల్లరిలో దాదాపు 130 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాదిమంది రాష్ట్రాన్ని వదిలి వెళ్లారు. వందలాది మంది గాయపడ్డారు, తినడానికి తిండి లేక తాగడానికే నీళ్లు లేక మణిపూర్ ప్రజలు చాలా కష్టాలు అనుభవిస్తున్నారు. మనదేశ ప్రధానం సంఘటన జరిగిన నెల రోజుల తర్వాత స్పందించడం అనేది చాలా సిగ్గుచేటు. మహిళలకు రక్షణ కల్పించాలంటే చట్టాలు చేసే చట్ట సభలకు వెళ్లలంటే అన్ని పార్టీల మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ ఐక్యత వేదిక పలు సంఘాల నాయకులు, గిరిజన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




క్రైస్తవుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం




నిరసనలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

**క్రైస్తవుల శాంతి ర్యాలీ**

**ధరూర్, జూలై 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులకు నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మండల ఐక్య సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా శాంతి ర్యాలీ చేపట్టారు. అనంతరం వైఎస్ఆర్ చౌరస్తాలో మణిపూర్ హింసా కాండకు బలైపోయిన ఆడపడుచుల విషయమై పాస్టర్లు సురేష్‌పాల్, కృపరాజ్ ప్రభాకర్, అబ్రహాం, సురేష్, రూబేన్‌లు మాట్లాడారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అక్కడి ప్రభుత్వాలు నియంత్రించలేకపోతున్నాయని అన్నారు. మణిపూర్ సంఘటనతో యావత్ భారతదేశం అంతా రోడ్లపైకి వచ్చేలా చేసిన ప్రభుత్వాలకు తగిన బుద్ది చెప్పాలని ఈ సంధ్భంగా క్రైస్తవులకు సూచించారు. మతతత్వాలు, మతాల పేరుతో అక్కడి ప్రభుత్వాలు క్రైస్తవులను హింసిస్తున్నాయని, క్రైస్తవులంతా ఒక్కసారి శాంతిని వీడితే ఏమవుతుందో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు, యువతులను టార్గెట్ చేసి వాళ్లను నగ్నంగా రోడ్లపై ఊరేగించడం అన్యాయమన్నారు. నడిరోడ్డునే వందలాది మంది మానభంగాలు చేస్తున్న అక్కడి ప్రభుత్వం కళ్లుండి ఆవేదన వ్యక్తం చేశారు. సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం వైఎస్ఆర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ నరేష్‌కు వినతి పత్రం అందజేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఇళ్లను మంజూరు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ నాగేష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:**నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులందరికి రెండు పడక గదుల హామీని నేరవేర్చి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ నాగేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 2 పడక గదుల హామీని నేరవేర్చకుండా స్థలం ఉన్న వారికి గతంలో రూ.5లక్షల నిర్మాణానికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చి వాటిని కూడా తుంగలో తొక్కడం దారుణమన్నారు. ప్రస్తుతం గృహలక్ష్మి పథకం పేరుతో రూ.3లక్షలు మంజూరు చేస్తామని పేర్కొనడం దారుణంగా ఉందని, అర్హులైన అందరికి రూ.5లక్షలు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో అనేక ఆంక్షాలు విధించి లబ్దిదారులకు న్యాయం జరగకుండా ప్రభుత్వం కుట్రలు చేసిందని, వాటిని సడలించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు 2 పడక గదుల ఇండ్ల సమస్యను ప్రస్తావిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని డిమాండ్ చేశారు, రాబోవు ఎన్నికల్లో ప్రచారానికి వెళ్లే నేతలను తరిమికొడుతారని హెచ్చరించారు. గృహలక్ష్మి పథకాన్ని మరియు ఇండ్ల నిర్మాణ పథకాన్ని విడతల వారిగా కాకుండా ఒకే పర్యాయం చేపట్టి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.



కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ నాగేష్

## విష జ్వరాలతో జాగ్రత్త : మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి - జ్వరం తగ్గకుంటే వెంటనే**

**ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోండి**



**వీపనగండ్ల, జూలై24, ప్రభాతవార్త:** గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షంతో ప్రజలు విష జ్వరాల బారినపడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ప్రజలకు తగిన సూచనలు సలహాలు చేశారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని అన్ని గ్రామాల ప్రజలు వాతావరణంలో మార్పులు రావడం వలన , ఇంకా వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట సామాగ్రిపై ఈగలు, దోమలు వాలకుండా కప్పి ఉంచాలని, వేడివేడిగా ఉన్న ఆహార పదార్థాలను తినాలని, గోరువెచ్చని నీళ్లను తాగాలని, ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ వర్షాకాలంలో ఫ్లూ జ్వరంతో పాటు జలుబు, దగ్గు లక్షణాలు మూడు రోజులైనా తగ్గకపోతే వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. డెంగ్యూ, చికెన్ గున్యా, ఫ్లూ, పచ్చకామెర్లు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సలహాలు సూచనలు చేశారు. దగ్గు జలుబు ఎక్కువగా ఉన్నచో మాస్కులు ధరించాలని తెలిపారు. ఆశా వర్కర్లు ప్రతి గ్రామంలో ప్రజలకు విష జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.

## గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి..

**మక్తల్, జూలై 24 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో ఉన్న విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా సంస్థలు ప్రారంభమై రెండు నెలలు గడస్తున్నా ఈ రోజుకు నోట్‌బుక్స్ పంపిణీ చేయకుండా గురుకులాల్లో చదివే విద్యార్థులకు చదువును నిర్వీర్యం చేస్తుందని అన్నారు. సోమవారం బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభాపూలె తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల బాలికల గురుకులను ఎల్లమ్మకుంట మక్తల్‌లో సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల ఇంఛార్జి ప్రిన్సిపల్ శైలజతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్కూళ్ల ఓపెన్ అయిన తర్వాత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మాత్రమే పంపిణీ చేసి ఇన్ని రోజులైనా పిల్లలకు రాసుకోవడానికి నోట్‌బుక్స్ అందజేయలేనది మా దృష్టికి వచ్చింది. ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ 119 తెలంగాణలో ఓపెన్ చేశామంటుదే తప్ప వాళ్లకు సరైన మౌలిక వసతులు ఇప్పటివరకు కల్పించలేదన్నారు. వెంటనే విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, రామకృష్ణ, తిరుమలేష్ పాల్గొన్నారు.



గురుకులాల్లో విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**ఇలా వెళ్తాం అలా తీసుకువెళ్లాం మాకే భయం లేదంటున్న బియ్యం వ్యాపారులు**

**మాగనూరు, జూలై 24 ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను మాగనూరు యువకులు పట్టుకుని పోలీసులకు అప్పజెప్పిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే మాగనూరు మండలంలోని శాంతి అనే వ్యక్తి మాగనూరు గ్రామంలో రేషన్ బియ్యం తీసుకుని కర్ణాటకకు తరలిస్తున్నట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. ఈ విషయాన్ని మాగనూరు గ్రామ ప్రజలు పోలీసులకు తెలియజేసి ఆదివారం రాత్రి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని మాగనూరు ఎస్సై మల్లేష్ తెలిపారు. పంచనామా నిర్వహించి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు వాటిని అప్పగించడం జరిగిందని వారు అక్రమ రేషన్ బియ్యాన్ని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మాగనూరు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున మక్తల్‌కు చెందిన ఒక వ్యక్తి మాగనూరు మండల కేంద్రంలో కొంతమందిని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వివిధ గ్రామాలలో తిరుగుతూ పేద ప్రజల నుండి చౌకగా రేషన్ బియ్యాన్ని కొని అధిక ధరకు కర్ణాటక ప్రాంతంలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు తెలిపారు. కాని అక్రమంగా బియ్యాన్ని కొనుగోలు చేసేవారు ఇది మాకేమీ కొత్త కాదని అధికారులకు ఏమివ్వాలో అది ఇస్తాం నాలుగు రోజులలో బయటకు వస్తామంటూ ధీమా వ్యక్తం చేసినట్లు స్థానికులు తెలిపారు. మరి అధికారులు కేసు నమోదు చేసి వదిలేస్తారా సదరు వ్యక్తిపై చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటారా వేచి చూద్దాం.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

## నేడు అమరచింతలో బోనాల పండుగ



**అమరచింత, జూలై24, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో శ్రీకృష్ణ నగర్‌లో వెలసిన పోచమ్మ పండుగ మంగళవారం బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తాటికొండ రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళశారం ఉదయం పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయని పట్టణ ప్రజలు భారీగా పాల్గొని తమ మొక్కులను తీర్చుకోవాలని కోరారు.

## జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం



**వీపనగండ్ల, జూలై24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బొల్లారం గ్రామంలో జాతీయ క్షయ నివారణ దినోత్స వం లో భాగంగా సోమవారం డాక్టర్ హేమవర్ధన్ బొల్లారం గ్రామంలోని టీబీ వ్యాధిగ్రస్తులను కలిసి వారికి సూచనలు ఇచ్చారు. టీబీ కలిగిన వారు పోషకాహారం తీసుకోవాలని, క్రమంగా చికిత్స తీసుకోవాలని పబ్లిక్‌లో తిరిగేటప్పుడు పబ్లిక్‌లో తిరిగేటప్పుడు మాస్కు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలనిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## జడ్పీ పాఠశాల ఆవరణంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించాలి: ఏబీవీపీ నిరసన




**అమరచింత, జూలై24, ప్రభాతవార్త:** జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణంలో విద్యుత్ అధి కారులు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే తొ లగించాలని డిమాండ్ చేస్తు సోమవారం ఏబీ వీపీ ఆధ్వర్యంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ముందు విద్యార్థులు కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ అచల్ మాట్లాడుతూ... పాఠశాల ఆవరణంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మన్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు ఆటల పోటీల సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని తక్షణమే విద్యుత్ అధికారులు పాఠశాల ఆవరణంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## మూసాపేట ఎస్సైగా శ్రీనివాసులు



**మూసాపేట, జూలై 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా శ్రీనివాసులు, మూసాపేట మండల పోలీస్ స్టే షన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయభాస్కర్ బదిలీపై మహ బూబ్‌నగర్‌కు వెళ్లగా అతని స్థానంలో గద్వాల జోగులాంబ జిల్లా శాంతినగర్ నుండి మూసాపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై శ్రీనివాసులు వచ్చారు. సోమవారం మూసపేట ఎస్సైగా విధుల్లో చేరారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే న్యాయం చేయాలి

**బీఎస్పీ నాయకుల డిమాండ్**

**నవాబ్‌పేట, జూలై 24 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయకపోతే టిఆర్ఎస్ పార్టీని కనుమరుగు చేస్తామని నవాబ్‌పేట బిఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఇంకెన్ని రోజులు సమ్మె చేస్తే మీ మనసు కరుగుతుంది, కెసిఆర్ ఇలాంటి పరిపాలన మేమెప్పుడూ చూడలేదు, దయచేసి ప్రజలకు సేవ చేయండి లేకపోతే గద్దె దిగండని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జి రామచంద్రయ్య, నవాబ్‌పేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు జి.గిరి, సోషల్ మీడియా భాను వారియర్, మల్లేష్ ముదిరాజ్, శివకుమార్, రవి, శివకుమార్, రమేష్ నాయక్, సింగర్ చందు తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

◆జిల్లా చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియకు శ్రీకారం
◆నియోజకవర్గంలోని 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క యువతకు డ్రైవింగ్ లైసెన్స్ నమోదుకు అవకాశం
◆ప్రజల మేలు కోసం తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో లైసెన్స్‌లు జారీ
◆నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలో రాష్ట్ర మంత్రి వర్యులు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు, వాహన చోదకులకు తన ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ శిబిరాన్ని డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డిలతో కలిసి ట్రస్ట్ అధినేత ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, లైసెన్స్ లేదని,పోలీసులు జరిమానా విధించవద్దనే ముందు చూపుతో నాగర్‌కర్నూల్ జిల్లా చరిత్రలో మొదటి సారిగా ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క యువతకు, ప్రజలకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ నమోదుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఉచితంగా లైసెన్స్ ఇవ్వడానికి అయ్యే ఆన్‌లైన్ రుసుమును తన ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చెల్లించనున్నట్లు తెలిపారు. మిగతా ప్రాసెస్ మొత్తం రవాణా శాఖ నియమ నిబంధనలకు లోబడి ఎంపిక చేసి డ్రైవింగ్ లైసెన్స్ యువతీ, యువకులకు, వాహన చోదకులకు అందజేస్తామని తెలిపారు.ట్రస్ట్ ద్వారా కల్పించినసువర్ణఅవకాశాన్ని నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలోని యువతీ,యువకులు, వాహన చోదకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు ఫారాలు విడుదల చేసి యువతీ, యువకులకు ధరఖాస్తు ఫాంలను అందించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిదులు, నాయకులు తదితరులు ఉన్నారు.



ధరఖాస్తు ఫాంలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## స్వీపర్ల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తెస్తాం

- వనపర్తి జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి




జడ్పీ ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్వీపర్లు

**వనపర్తి టౌన్,జులై24,ప్రభాతవార్త:** స్వీపర్లకు కనీస వేతన చట్టం అమలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. రిలే నిరాహార దీక్షల సందర్భంగా సోమవారం వనపర్తి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వీపర్లు ధర్నా చేసి జడ్పీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి మోష మాట్లాడుతూ... నెలకు రూ.1623 వేతనంతో స్వీపర్లు దశాబ్దాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చాకిరి చేస్తున్నారన్నారు. ఇంత వక్కువ వేతనంతో ఏ ప్రభుత్వ శాఖల్లో పని చేయడం లేదన్నారు. కనీస వేతనం 27వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ 15 లక్షలు, చనిపోయిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.ఉద్యోగ భద్రత, పీఎఫ్, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని వసతులు కల్పించాలన్నారు. మీరు అందించిన వినతిపత్రం ఆధారంగా జిల్లా ప్రజా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామని జడ్పీ చైర్మన్ హామీ ఇచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఖాజా పాషా,శాంతన్న, గోపాల్‌గౌడ్,కురుమన్న,బాలస్వామి, చెన్నయ్య, శోభరాణి, అక్కమ్మ, గీత, సాయమ్మ, బీజన్ బి, వెంకటయ్య, నాగేష్ పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

◆గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, జులై 24 ప్రభాతవార్త:** ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి 120 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. వీటిలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 15 దరఖాస్తులు,భూ సర్వేకు సంబంధించి 3 దరఖాస్తులు, భూ సమస్యలు, ఇతర సమస్యలపై 102 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలను నిర్భయంగా తెలియజేయండి : జిల్లా ఎస్పీ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ కె.సృజన

**గద్వాల ప్రతినిధి, జులై 24 ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు సంబంధించి బాధితులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ కె.సృజన ప్రజావాణికి వచ్చిన ప్రజలకు సూచించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన 11 ఆర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా వైర్లెస్ సెట్లలో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సునిశితమైన అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, భూములకు సంబంధించిన సివిల్ ఫిర్యాదులు కోర్టు ద్వారానే పరిష్కరించుకునేటట్లు ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులలో చీటింగ్‌కు సంబంధించి 2 ఫిర్యాదులు, భూ వివాదాలకు సంబంధించి 2,ఆస్తి వివాదంకు సంబంధించి1, ఇతర అంశాలకు 4 సంబంధించి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

## పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**వెల్దండ, జులై 24 ప్రభాతవార్త:** మండలంలో పత్తి, మొక్కజొన్న, జొన్న పంటల రైతులు తెగుళ్ల నివారణకు కృషి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో రైతులు సాగు చేసిన పంటలను మండల ఏఓ మంజులతో కలిసి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల్లో ఎర్ర తెగుళ్లను గుర్తించామని, 191919 రకం మందులను లీటర్‌కు 10 గ్రాముల చొప్పున పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న, జొన్న పంటలకు కాండం తొలుచు పురుగుల నివారణకు గుళికలు వేయాలన్నారు. రైతులు సాగు చేసిన పంటల రికార్డులను పరిశీలించారు.రైతులు తప్పకుండాపంటల వివరాలను నమోదు చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సురేష్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

# మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత మంత్రి కేటీఆర్‌కే దక్కింది: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జులై 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నతమైన వ్యక్తి ఐటీ శాఖ మంత్రి, టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని జీఎస్ ఆర్ కార్యాలయం వద్ద మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ లతో కలిసి ఎమ్మెల్సీ కట్ చేసి మంత్రి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద మహిళలు 50 మందికి కుట్టు మిషన్లను కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోవాలంటే విప్లవాత్మకమైన సంస్కరణలు అవసరమని, ఆ దిశగా ఐటీ రంగాన్ని అభివృద్ధి పర్చేందుకు కేటీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అదే విధంగా పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసినివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు తోడేటిఅశోక్‌రెడ్డి,సంజీవ్‌కుమార్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఏజాస్, నాయకులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్, పిండి లింగారెడ్డి, మక్బూల్, గోళి సురేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ యువతరానికి ఆదర్శం మంత్రి కేటీఆర్

◆తెలంగాణ రాష్ట్రాన్ని ఇంటర్నేషనల్ ఎంప్లాయిమెంట్ హాబ్‌గా మార్చిన ఘనత కేటీఆర్‌కే దక్కింది : కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకుంటున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జులై 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు, టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ గతంలో పరిశ్రమల శాఖ మంత్రుల హయంలో పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలిపోయే పరిస్థితి ఉండేదని, నేడు కేటీఆర్ సారథ్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమల నుంచి పెట్టుబడులు పెట్టిస్తూ తెలంగాణ ప్రాంత నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత కేటీఆర్‌కే దక్కిందన్నారు. హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఎంప్లాయిమెంట్ హబ్‌గా మారుస్తున్న ఘనత కేటీఆర్‌దేనని ఆయన గుర్తు చేశారు. యువతకు మంత్రి కేటీఆర్ ఒక రోల్ మోడల్‌గా నిలిచారని ఆయన తెలిపారు. అనంతరం క్యాంప్ ఆవరణలో మొక్క నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయ్‌గౌడ్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, బాలునాయక్, బోజిరెడ్డి, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్‌గుప్త, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, నాయకులు భాస్కర్‌రావు, కుడుముల మనోహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**వెల్దండ, జులై 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు మార్గదర్శకులని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక రంగం, ఐటీ రంగాలను ఎంతో అభివృద్ధి చేశారని, విదేశాలకు చెందిన కంపెనీలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు.రానున్న రోజుల్లో మంత్రి కేటీఆర్ ఉన్నత పదవులు చేపట్టాలన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభజిల్లా అధ్య క్షులు బచ్చు రామకృష్ణ,మాజీ ఎంపీపీ జయప్రకాష్, నాయకులు వై.కృష్ణారెడ్డి, ఉప్పు ఆంజనేయులు, భాస్కర్‌రావు, ప్రభాకర్, రాజునాయక్, సామే ల్, ఈశ్వర్, వెంకటేష్ ముదిరాజ్, ప్రసాద్, హన్మంతు, టి.జంగయ్య, జంగిలి యాదగిరి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు కేక్ తినిపిస్తున్న యెన్నం భూపతిరెడ్డి

# మణిపూర్ అత్యాచార నిందితులను ఉరితీయాలి

- భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ



భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,జులై24,ప్రభాతవార్త:** మణిపూర్ గిరిజన మహిళల అత్యాచారం నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని, మహిళల ప్రజల మానప్రాణాలను కాపాడలేని సీఎం ,పీఎం నైతిక బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ కళావతమ్మ డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనలపై సోమవారం వనపర్తిలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేయడం అమానుషమని అన్నారు. అది మరవక ముందే ఇప్పుడు మొత్తం ఏడు మందిపై అత్యాచారం జరిగినట్లు వార్తలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ గోవులను, మహిళలను పూజించాలని నీతులు చెబుతుందని, ఆచరణ ఎక్కడని ప్రశ్నించారు. మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయన్నారు. మహిళలను కాపాడలేని సీఎం బీరేన్ సింగ్, పట్టించుకోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి మోష, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్,మహిళా సమాఖ్య నాయకులు శోభరాణి, అక్కమ్మ, నాగమ్మ, జ్యోతి, చంద్రమ్మ, సాయమ్మ, బీసన్ బీ, నూరన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# బోధన, అభ్యాసన పుస్తకాలపై ఉపాధ్యాయులకు అవగాహన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎఫ్‌ఎల్‌ఎన్‌లో భాగంగా జిల్లా స్థాయిలో 1 నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఆంగ్లం, గణితం, విషయ బోధన ప్రణాళికలు, మరియు అభ్యాసన పుస్తకాలపైన సోమవారం నుంచి బుధవారం వరకు 3 రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు హాజరై విద్యార్థులకు కనీస సామర్థ్యాలతో పాటు సబ్జెక్టు వారి తరగతి వారి అభ్యసన ఫలితాల సాధనను దృష్టిలో పెట్టుకొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించబడిందని, ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయసాలకు వచ్చి ఉపాధ్యాయులకు లెసన్ ప్లాన్స్, విద్యార్థులకు వర్క్‌బుక్స్ అందించడం జరిగిందని, వీటిని సక్రమంగా వినియోగిస్తూ బోధన అభ్యాసన ప్రక్రియను అర్థవంతంగా కొనసాగించేలా మండల స్థాయిలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాల్సిందగా డీఆర్పీలకు సూచించారు. అకాడడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ అయిన ఎండీ.షర్ఫుద్దిన్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ మురళీధర్‌రెడ్డి, వివిధ విషయనిపుణుల బృందం,అన్నిమండలాల నుంచి డీఆర్పీలు పాల్గొన్నారు.



అభ్యాసన ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# మొహరం ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**కోయిల్‌కొండ, జులై 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో పది రోజుల పాటు జరిగే మొహరం ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎంపిపి శశికళ భీంరెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మురళీదర్ అధ్యక్షతన శాంతి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపిపి శశికళ భీంరెడ్డి, భక్తుల సౌకర్యార్థం జడ్పీటిసి విజయ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బి. కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ నిర్వాహకులకు ఎంపిపి సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాములు, సోయల్, ఫజల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి శశికళ

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు






భూత్పూర్ మున్సిపాలిటీలో కెటిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

**భూత్పూర్, జులై 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటి శాఖల మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు సోమవారం భూత్పూర్‌లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ నిలువెత్తు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి కేక్ కట్‌చేసి పరస్పరం స్వీట్లు తినిపించుకున్నారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ యంగ్ డైనమిక్ లీడర్ మంత్రి కెటిఆర్ ఐటి రంగంలో గణనీయమైన పురోగతిని సాధించారన్నారు.పురపాలక శాఖ మంత్రిగా రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు ఆయా ప్రాంతాల అభివృద్ధికి దోహదపడ్డారని అన్నారు. భూత్పూర్, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మంత్రి కెటిఆర్ అభిమానులు నారుమడుల్లో కెటిఆర్ పేరిట పచ్చని నారును రూపొందించి తమ వీరాభిమానాన్ని చాటుకున్నారు.

## పంచాయతీ రాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రేవంత్‌రెడ్డికి ఘన సన్మానం



పంచాయతీ రాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, జులై 24 ప్రభాతవార్త:** పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తుమ్మల రేవంత్‌రెడ్డిని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ శ్రీనివాసులు, కార్యాలయ అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీటు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఉద్యోగికి తగు న్యాయం చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తానన్నారు. హక్కుల సాధన కోసం ఉద్యోగులను కలుపుకొని ప్రభుత్వం ద్వారా తమ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. సన్మానించిన వారిలో సూపరింటెండెంట్ మోహన్‌లాల్, ఎంపీఓ సునిత, పంచాయతీ కార్యదర్శి ఫయాజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అలంపూర్ మండలం సింగారం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

**అలంపూర్, జులై 24 ప్రభాతవార్త:** శాంతినగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు, యువకులు మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ర్యాలంపాడు శీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువా కప్పి ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డా. సంపత్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో ఏఐసిసికార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సంపత కుమార్,అలంపూర్‌మండల అధ్యక్షులు అడ్డాకుల రాము, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ర్యాలంపాడు శ్రీను,ఈశ్వరయ్య, శ్రీనివా సులు, మధు రవికుమార్, గోపాల్, సాయిబాబా, రాముడు, మహేష్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల ధరఖాస్తుల ఆహ్వానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల భర్తీకి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. కళాశాలలో ఖాళీగాఉన్న తెలుగు, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్,డైరీ సైన్స్ సబ్జెక్టులను బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత సబ్జెక్టులో నెట్, సెట్, పీహెచ్‌డీ ఉండి బోధన అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. జూలై 26న సాయంత్రం 4 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంఎస్సీ డైరీ సైన్స్ అభ్యర్థులు లేనిచే దానికి సమానమైన విద్యార్హత కలిగిన సబ్జెక్టు వారు ధరఖాస్తు చేసుకోవచ్చునని, ఇంటర్వ్యూ తేదీలను ధరఖాస్తు అభ్యర్థులకు ఫోన్ ద్వారా తెలియజేయనున్నట్లు తెలిపారు.

## హరితహారం లక్ష్యాలను చేరుకోవాలి



**వెల్దండ, జులై 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం లక్ష్యానికి చేరుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. వెల్దండ మండల పరిదిలోని కుప్పగండ్ల, రాఘాయిపల్లి, తిమ్మినోనిపల్లి గ్రామాల్లో సోమవారం ఎంపీడీఓ శ్రీనివాసులు పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయ రికార్డులను పరిశీలించారు.గ్రామంలో ఈజీఎస్ ద్వారా నాటుతున్న మొక్కలను పరిశీలించారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఇచ్చిన హరితహారం లక్ష్యాలకు చేరుకొని నాటిన ప్రతి మొక్కను బ్రతికించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపీఓఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్‌గౌడ్,కార్యదర్శులు స్వప్న, విష్ణు, మంజుల తదితరులు ఉన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా రాజకీయాలపై చర్చ

**అలంపూర్,జులై 24 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే సంతప్‌కుమార్, మాజీ ఎంపిపి పిసిసి ప్రధాన కార్యదర్శి కొంకల నాగేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు కొంకల గ్రామంలో సమావేశమయ్యారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో ఇప్పుడు జరుగుతున్న రాజకీయాల గురించి త్వరలో రాబోయే ఎన్నికల గురించి చర్చించారు. అందరం ఐకమత్యంతో రాబోయే ఎన్నికల్లోగెలుపే లక్ష్యంగా ముందుకు పోవాలని చర్చించారు. కార్యక్రమంలో వడ్డేపల్లి మండలం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, డిసిసి కార్యదర్శి సత్యప్రసాద్‌రెడ్డి, ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మందరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవల్లి రవికొంకల సర్పంచ్ వెంకట్‌రాములు,ఇటిక్యాల రామచంద్రారెడ్డి, పుటాన్‌దొడ్డి వెంకటేష్, పచర్లకుమార్ పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

**వీపనగండ్ల,జులై24,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు బాల కృష్ణ చారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు పర్మనెంట్ చేయాలని సోమవారం నుండి సమస్య పరిష్కారమయ్యే వరకు సమ్మెలో ఉంటామని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, కృష్ణమ్మ , నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ స్ఫూర్తితో ఇద్దరి చొప్పున అనాథ విద్యార్థుల చదువు బాధ్యత

**-మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**


పాఠశాలకు ఫ్యాన్లు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు జన్మదిన సందర్భంగా కల్వ కుర్తి పట్టణంలో బీఆర్ఎస్వీ ఆధ్వ ర్యంలో కేజీబీవీ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేకును మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కట్‌చేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలకు 12 ఫ్యాన్లను అందజేశారు. కేటీఆర్ స్ఫూర్తితో ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు లేని ఇద్దరు విద్యార్థుల చొప్పున వారి చదువు బాధ్యత తీసుకుంటానన్నారు. బాగా చదువుకోవాలని ముఖ్యంగా ప్రభుత్వ గురుకులాల్లో, వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులు అదృష్టవంతులని, ఎందుకంటే మీకు ఫోన్లు, టీవీల బాధ ఉండదన్నారు. వాటి భారిన పడి చాలా మంది విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని, బానిసలుగా అయిపో తున్నారన్నారు. బాగా చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడి , మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం,కౌన్సిలర్లు సైదులుగౌడ్,షాహీన్‌బేగం,బీఆర్ఎస్ నాయకులు బావండ్ల మధు, నూనె శ్రీనివాస్, మధు, ఖాదర్, భగత్‌సింగ్, ముజ్జు, తాహేర్ అలీ, గోపాల్,బీఆర్ఎస్వీజిల్లానాయకులుఆనంద్‌గౌడ్,ప్రిన్సిపాల్ ఫాతిమా, కిరణ్ మై,కేజీబీవీ ఎస్ఓలు రమాదేవి, శైలజ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ట్రాన్స్ జెండర్‌లకు ఈవీఎంలపై అవగాహన



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ఐడీ ఓసీ ఆవ రణలో ఏర్పాటు చేసిన ఈవీఎం ఓటింగ్ అవగాహన కేంద్రంలో సోమవారం ఎన్నికల ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై 15 మంది ట్రాన్స్ జెండర్లకు ఎన్ని కల తహసీల్దార్ జాకీర్ అలీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ ఓటర్లకు నమూనా ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై కంట్రోల్ యూని ట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లు పనిచేసే విధానంపై అవగా హన కల్పించారు. స్వయంగా ట్రాన్స్ జెండర్లు ఓటు వేసి అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు అవగాహన ఈవీఎంల ద్వారా ఓటును వినియో గించుకొని పరిశీలించాలరు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల తహసీల్దార్ జాకీర్ అలీ మాట్లాడుతూ ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటు హక్కును నమోదు చేసుకోవా లన్నారు.భారత రాజ్యాంగం ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించిం దని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ట్రాన్స్ జెండర్లందరు తమ తమ నియోజక వర్గాల్లోని మండలాల్లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా లో ట్రాన్స్ జెండర్‌ల ఓటింగ్ శాతం చాలా తక్కువగా ఉందని, సంఘంలోని ట్రాన్స్ జెండర్లందరికిఅవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవా లన్నారు. కార్యక్రమలో డీటీరఘు, ట్రాన్స్ జెండర్లు సోహి, సింధు, కుమారి, కృష్ణవేణి, రామలక్ష్మమ్మ, చిన్నమ్మ,నిచత, కరిష్మా, మల్లికా, ఈవీఎం నిర్వా హకులు చెన్నయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్య క్రమంలో అదనపు కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 166 వినతులు స్వీకరించారు. అందులో 120 ధరఖాస్తులు ధరణివి కాగా 46ధరఖాస్తులు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రతి ఫిర్యాదు దారుడి సమస్యను విని సమాధానాలిస్తూ ప్రతి ఫిర్యాదు దారుడి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగరావు, ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మండలానికి సాగునీరు తేవడమే ఎమ్మెల్యే ఆశయం

**కోయిల్‌కొండ, జూలై 24 ప్రభాతవార్త:** మండలానికి సాగునీరు తేవడమే నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఆశయమని ఎంపిపి శశికళ భీంరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని సూరారం రైతువేదిక దగ్గర గ్రామ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్య క్రమానికి ఎంపిపి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ 24 గంటల పాటు రైతులకు నిరంతరం ఉచిత విద్యుత్ అందిస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్‌రెడ్డి మూడు గంటలు ఇస్తే సరిపోతుందని చెప్పడం ఇంతవరకు సమంజసమని ఎంపిపి ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం రైతులను మోసం చేయడానికి పూనుకుంటుందని ఆమె కాంగ్రెస్ పార్టీ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ క్షమాపణలుచెప్పే వరకునిరసన కార్యక్రమాలు ఉంటాయని ఎంపిపి తెలి పారు. కార్యక్రమంలో మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, మం డల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, మండల సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మోదీపూర్ సర్పంచ్ బి.రవి,ఎంపిటిసి మణెమ్మ,నల్లవల్లిసర్పంచ్ ఆంజనేయులు, పార్థ సారథి, గోపాలమిత్ర వెంకోజీ, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన జడ్పీటీసీ

**అడ్డాకుల,జూలై24,ప్రభాతవార్త:**మండల పరిధిలోని రాచాల గ్రామంలో కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఉప్పరి అశోక్ ఇటీవల గత 15 రోజుల క్రితం పాటు కాటుకు గురై మృతి చెందాడు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,తక్షణ సాయం కింద రూ.10వేలు అంద జేశారు. ప్రతి నెల తన సొంత డబ్బుల నుండి ప్రభుత్వ పెన్షన్ వచ్చే వరకు పింఛన్ అందిస్తానని, ఈనెల పెన్షన్ ముందే రూ.2వేలు అందించడం జరి గిందని, అదే విధంగా పెద్దపాప కేజీబీవీ స్కూల్లో చేర్పించేందుకు ఎమ్మెల్యేతో మాట్లాడి చేర్పిస్తానని,గృహ నిర్మాణంకోసం ప్రభుత్వం ద్వారా సాయం అందేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జడ్పీటీసీ వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు గౌని గంగిరెడ్డి, మదనాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చక్రపాణి రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, రమేష్, పాల్గొన్నారు.

## లక్ష్మి సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**వనపర్తి టౌన్,జూలై24,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో 500 మంది మహిళలను సైన్యంగా ఏర్పాటు చేసిన ఘనత కామ్రేడ్ లక్ష్మి సెహగల్ అని లక్ష్మి సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మి సెహగల్ 11వ వర్ధంతి రాంనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటంలో పని చేస్తూనే 5000 మంది మహిళా సైనికులను తయారు చేశారని, విదేశీ వస్తువులను బహిష్కరించారని, మద్యపానాన్ని నిషేధించారని , ఉద్యమానికి నాయకత్వం వహించారని, డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.కులం పేరా మతం పేరా ప్రాంతం పేరా దాడులు దౌర్జన్యాలు హత్యలు, అత్యాచారాలు జరుగు తున్నాయని అరికట్టడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్మి సెహగల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని భావితరాలకు అవసరమైన ఉద్యమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక, కవిత, సువర్ణ, శ్యామల, అలివేల, అరుణ తదితరులు పాల్గొన్నారు.

### మన ఊరు-మన బడి పనులను

# సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయండి

**● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద మొదటి విడతగా చేపట్టిన 290 పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను రానున్న సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సంబంధిత ఇంజనీరింగ్ అధి కారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో అధికారులతో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మన బడి పనులను ఆయా ఇంజనీరింగ్ శాఖాధకారులు, ప్రత్యేక శ్రద్ధతో మొదటి విడత పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా పనులకు సంబంధించి ఎప్పట కప్పుడు పర్యవేక్షిస్తూ ఆయా ఏజెన్సీలతో సమన్వయం చేసుకొని మొదటి విడతలో మంజూరైన అన్ని పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు రానున్న సెప్టెంబర్ నాటికి పూర్తయ్యేలా చూడాలని ఈఈలను ఆదేశించారు. రూ.30లక్షల లోపు అంచనా గల 217 పాఠశాలలు, రూ.30 లక్షలకు పైగా అంచనా గల 73 పాఠశాలల వారీగా పనుల పురోగతి ఎప్పటిక ప్పుడు పూర్తి చేస్తారో అనే వివరాలను ఏఈ వారిగా సమీక్షించారు. ఇప్పటి వరకు 15కోట్ల రూ॥లు విడుదల చేశామన్నారు. పాఠశాలల పనులను వేగ వంతంగా పూర్తి చేసేందుకు అందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. మన ఊరు మన బడి కార్యక్ర మంలో చేసే ప్రతి పనికి సరైన నాణ్యత విషయంలో రాజీ పడవద్దన్నా రు. అన్ని పనులకు సంబంధించి ప్రతి వారం పురోగతి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా పురోగతి పనులను, సమీక్షించి జూలై, ఆగస్టు,సెప్టెంబర్ మాసాల్లో పూర్తయ్యేలా టార్గెట్ నిర్ణయించారు. జిల్లాలో రెండో విడతపాఠశాలలను సైతం ఆగస్టులో ఎంపిక చేయనున్నట్లు ఆయ న తెలిపారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ కుమార్, డీఈఓ గోవిందరాజులు, ఈఈలు దామోదర్‌రావు, రాంచంద్రరావు, డిప్యూటీ ఈఈలు దుర్గప్రసాద్, ప్రతాప్, నాగలక్ష్మి, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నయీుద్దీన్, ఈడీఎం నరేష్, మండ లాల విద్యాధికారులు, ఏఈలు తదితరులు ఉన్నారు.

# పిల్లల్లో భాష, గణిత సామర్థ్యాలను పెంపొందించాలి

**▸▸ డీఈవో రవీందర్ ▸▸ ఎఫ్‌ఎన్‌ఎల్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం**


మాట్లాడుతున్న డీఈవో రవీందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 24, ప్రభాతవార్త:** తొలిమెట్టు కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లతో జిల్లా , మండల స్థాయి రిసోర్స్ పర్సన్లకు నిర్వహించే మూడు రోజుల శిక్షణ డీఈవో రవీందర్ సోమవారం ప్రారంభించారు. ప్రాథమిక స్థాయి విద్యా ర్థుల్లో మౌలిక భాష గణిత సామర్థ్యాలను పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి ందన్నారు. ప్రతి మండలం నుంచి తెలుగు, గణితం, ఆంగ్ల సబ్జెక్టులకు ఇద్దరిచొప్పున మొత్తం ఆరుగురు మండల రిసోర్స్ పర్సన్లు జిల్లా స్థాయి శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఎన్‌సీఈఆర్‌టీ వారు ఒకటి నుంచి ఐదు తరగతులకు పాఠ్య ప్రణాళికలు రూపొందించారని,అదేవిధంగా పిల్లల అభ్యసనం చేయడానికి వర్క్ బుక్స్ రూపొందించారని, వాటిని ఉపయోగించి పిల్లల్లో భాషా గణిత సామర్థ్యాలను ఏ విధంగా సాధించాలో శిక్షణ ద్వారా అర్థం చేసుకో వాలన్నారు. పిల్లలందరూ చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా ఉపాధ్యా యులందరూ కృషి చేయాలని చెప్పారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోర్స్ డైరెక్టర్ జిల్లా అకా డమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు తెలుగు కే నాగరాజు, ప్రకాశ్,గణిత జగదీశ్వర్‌రెడ్డి,దానంరవీందర్, ఆంగ్లం విద్యాసాగర్‌రావు, అంజలిరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికార ంలోకి వచ్చిన వెంటనే మహిళల వంట గ్యాస్ కష్టాలు దృష్టిలో ఉంచుకొని రూ.500కే సిలిండ్ అందించనున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్య దర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజాపూర్ మండలం సింగమ్మగూడ తండా నుంచి ప్రజాహిత పాద యాత్ర తిరిగి ప్రారంభమైంది. అదే ఉత్సాహంతో కార్యకర్తలు ప్రజల నడుమ యాత్ర కొనసాగింది. లండాలను, పంచాయతీల్లో యాత్ర కొన సాగిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4వేలు అందజేస్తామన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని ప్రభుత్వాన్ని సాగనంపాలి



**ఇటిక్యాల, జూలై 24 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ 9 ఏళ్లకు పైగా అధికారం కొనసాగిస్తున్నా రెండుసార్లు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం జరిగిందని హామీలు నెరవేర్చ కపోవడంతో కెసిఆర్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని బిజెపి పార్టీ జిల్లా మైనార్టీ, దళితమోర్చా జిల్లా నాయకులు అబ్దుల్లా, సంపత్‌కుమార్, దశరథం సాగర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పా టు కొరకు ప్రజలు, యువత ఉద్యోగులు సకల జనుల సమ్మె, ధర్నాలు, నిరసనలు, అదే విధంగా విద్యార్థుల ఆత్మబలిదానాల వల్ల ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకున్నామని ప్రత్యేక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు లకు, ప్రజలకు ఇచ్చిన హామీలు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రైతు రుణ మాఫీ, ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని రెండుసార్లు ప్రజల ను ప్రలో భపెట్ట అధికారంలోకి రావడం జరిగిందని కానీ ఛలో బాటసిం గారం కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వస్తే ఆయనను అరెస్టు చేయడం అలాగే కార్యకర్తలను ఎక్కడిక క్కడ అరెస్టు చేసి ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతందని తెలంగా ణలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల ని బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే వరకు కార్యకర్తలు పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో బిజెవైఎం, బిజెపి నాయకులు నాగరాజుయాదవ్, రంజిత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి : జడ్చర్ల ఎమ్మెల్యే

**మిడ్జిల్, జూలై 24 ప్రభాతవార్త :** ప్రియతమ నేత, మాజీ మంత్రివర్యులు డా. లక్ష్మారెడ్డి సహకారంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్‌ఎఫ్ లబ్దిదారులకు సోమవారం చెట్ల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లా డుతూ సీఎంఆర్ చెట్ల ద్వారా పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని వారి కండ్లలో సంతోషం నింపడానికి ముఖ్యమంత్రి నిధుల నుంచి ఈ పథకం తీసుకురావడం జరిగిందని తెలిపారు. పేదవారికి ఇది ఒకవరం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బరిగల సుదర్శన్,జడ్పీటిసి శశిరేఖబాలు,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్యాం సుందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సుధా బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి,ఎంపిటిసి వసంత రమేష్, వార్డు మెంబర్ గోపాలు,జగన్‌గౌడ్,కావలి వెంకటయ్య, దేవరాజు, మం డల యూత్ వింగ్ అధ్యక్షుడు పట్నం బంగారు, సోషల్ మీడియా అధ్యక్షుడు మంద భీమరాజు, ప్రేమ్‌కుమార్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు జగన్‌గౌడ్ పాల్గొన్నారు.



## ఇజిఎస్ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**ఉప్పునుంతల, జూలై 24 ప్రభాతవార్త:** మండలంలోని తాడూరు గ్రామం లో సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడు తున్న ఫార్మేషన్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేల కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న ఫార్మేషన్ రోడ్డు పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మర్రిబావి దగ్గర పనులను ప్రారంభించారు. ఈ పనులలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అలివేలకృష్ణయ్య,ఇజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఉమాప తిచారి, పంచాయతీ కార్యదర్శి తులసిరామ్,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య, గ్రామస్తులు చంద్రమౌళి, బుచ్చయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నిండుకుండలా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు

**ధరూర్, జూలై 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 9.567 టీఎంసిలు కాగా ప్రస్తుతం 8.107 టీఎంసిల నీరు నిల్వ ఉంది. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పంపు ద్వారా 1500 క్యూసెక్కులు ఎత్తిపోస్తున్నారు. అలాగే భీమా లిఫ్ట్ వన్ ద్వారా 1300 క్యూసెక్కుల నీరు ఎడమ కాలువ ద్వారా 820 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 820 క్యూసెక్కులు భీమా లిఫ్ట్ టు ద్వారా 750 క్యూసెక్కులు టోటల్ అవుట్‌లో 4537 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

## ఎమ్మెల్యేకు పూలకుండీని అందజేసిన ఆర్డీఓ

**గద్వాల ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఆర్డీఓగా బాధ్యతలు స్వీక రించిన డి. చంద్రకళ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలకుండీని అందజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్య క్షుడు చెన్నయ్య, ఎంపిపి ప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.

## నేడు మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూ

**లింగాల, జూలై 24 ప్రభాతవార్త:** మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకు న్న లబ్దిదారులకు నేడు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గీతాం జలి తెలిపారు. మండలంలోని మైనార్టీ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకున్న మైనార్టీలు మంగళవారం రోజున అనగా ఈనెల 25వ తేదీన ఉదయం 11 గం.లకు ఎస్‌బిఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాం క్, గ్రామీణ వికాస్ బ్యాంక్ తుమ్మన్‌పేట బ్యాంక్‌ల ఆధ్వర్యంలో లింగాల ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ది దారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకుని ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

## నూతన ఎస్సైని సన్మానించిన మాజీ ఎంపిపి

**మహ్మదాబాద్, జూలై 24 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌కి నూతనంగా వచ్చిన ఎస్సై సురేష్‌ను మాజీ ఎంపిపి శాంతిరంగ్య మర్యా దపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించారు. ఎస్సైతో మాట్లాడుతూ మండలంలోని సమస్యలపై చర్చించారు. మండలంలో తమవంతు సహ కారం ఎప్పుడైనా అందిస్తానని తెలిపారు.మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం, యువ నాయకుడు వేణుగౌడ్, ఎల్‌హెచ్‌పిఎస్ భాష, నర్సింలు, రవి, అంజి, మోహన్, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

## కొరటికల్లులో పత్తి పంట పరిశీలన

**ఉప్పునుంతల, జూలై 24 ప్రభాతవార్త:** మండలంలోని కొరటికల్లు గ్రామంలో సోమవారం వానాకాలంలో సాగు చేసుకున్న పత్తి పంటను మండల విస్తీర్ణాధికారి మంతటి భరత్‌కుమార్ పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటలకు రసంపీల్చే పురుగుల ఉధృతి అధికంగా ఉన్నందున వర్షం తగ్గినవెంటనే పిప్రోనిల్ 400 మి.లీ. ఎకరానికి 200లీటర్ల నీటి లో కలిపి పిచికారి చేసుకోవాలని, అదేవిధంగా 19,19,19,1కిలో ఎకరా నికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**అడ్డాకుల,జూలై24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వర్నే గ్రామ సర్పం చ్ బంగారయ్య సోదరుడు సహదేవుడు వారి కుమారుడు సుశాంత్(13) బ్రెయిన్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమ వారం తుది శ్వాస విడిచాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి సుశాంత్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి,రూ.10వేలు ఆర్థిక సాయం అంద జేశారు. జడ్పీటీసీ వెంట గ్రామ సర్పంచ్ బంగారయ్య, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమో హన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, ఎంపీటీసీ అనిత సుధాకర్ రెడ్డి,బొడ్డు రమేష్,ప్రకాష్,బాలస్వామి, అంజి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గద్వాల ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర పురపాలక ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్‌చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ వద్ద ఉన్న రెడ్‌క్రాస్ సన్నిధి అనాథాశ్రమంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో చదువు తున్న నిరుపేద విద్యార్థి కుమారి ఊర్మిలకు రూ.25000 ఆర్థికసాయం చెక్కును అందజేశారు. నిరుపేదలకు బ్లాంకెట్లు,లాంగ్ నోట్ బుక్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, జెడ్పీ టీసీలు వెంకటేశ్వరమ్మ,రాజేశ్వరి, ఎన్ఆర్ఐ రామయ్య, రెడ్‌క్రాస్ ట్రెజరర్ జగపతిరావు పాల్గొన్నారు.

**అమరచింత,జూలై24,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం అమ రచింత మున్సిపల్ కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ స్వగృహంలో టీఆర్ఎస్ పార్టీ నాయ కులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని దేశంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి తెలంగాణరాష్ట్రాన్ని అన్ని విధాలుగా అబి.వృద్ధి జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ ఎస్ఎ రాజు,టీఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజు, అక్కల నరసింహులు గౌడ్, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, టీఆర్ఎస్‌నాయకులు చిన్నబాలరాజు, రఫీ,కౌన్సిలర్లు రాజ్‌కుమార్, సింధూజ ,రాజేందర్, మహిపాల్,రాము,కళానందం, కడియాల నరసిం హులు, జింక రవి, కలాంపాషా, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డాకుల,జూలై24,ప్రభాతవార్త:** ఐటీ శాఖ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్ర తినిధులు , బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జునరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయ కులు చంద్రమోహన్‌రెడ్డి, జడ్పీ మాజీకోఆప్షన్ సభ్యులు పొన్నకల్ మహి మూద్ , మండల కో ఆప్షన్ ఖాజా గోరి, వివిధ గ్రామాల సర్పంచులు శ్రీకాం త్, ఆంజనేయులు, విజయ్ కుమార్, కిషన్ నాయక్, భాగ్యలక్ష్మి , రాజు నాయక్, రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు ఎలుసరి బాలరాజు, అడ్డాకుల టౌన్ యూత్ అధ్యక్షులు మహేష్ యాదవ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, గోరి ఎంపీటీసీ చంద్రయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు యువ కులు వెంకటేష్, కృష్ణయ్య, దేవన్న, భాస్కర్ గౌడ్, రాజేందర్, సాయన్న, గాలెన్న,భాస్కర్ దేవదానం, శ్రీను, తార్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**వెల్దండ, జూలై 24 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహణ అధ్యక్షులు, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి వర్యుల కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారా యణరెడ్డి కట్ చేసి మంత్రి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కులచిన్న జంగయ్యయాదవ్, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

**విజేతలకు బహుమతులు అందజేత:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ క్రీడాకారులకు పెద్దపీట వేయడమైందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయ ణరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో ముగిసిన పీపీ ఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లతో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బ్లూ వారియర్స్ జట్టు విజేతకు రూ.15వేల నగదు, షీల్డ్, బ్లాక్ స్కాట్ జట్టు ద్వితీయ స్థానంలో నిలువగా రూ.10వేల నగదు, షీల్డ్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహ జమని, ఓటమిపాలైన క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా మరింత తర్ఫీదు పొంది క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, సర్పంచ్‌లు రామకృష్ణ, శంకర్‌నాయక్, నాయకులు రాజశేఖర్, గోళి సురేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, నారాయణనాయక్, కాదూ రాం,రాజుయాదవ్, రాములు, రాంకోటి,మీసాల అంజయ్య, తానేష్, మాస్టర్ అంజి, మల్లేష్‌యాదవ్; , రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**వనపర్తి టౌన్,జూలై24,ప్రభాతవార్త:** మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ... మిషన్ భగీరథ కార్మికులు వనపర్తి జిల్లాలో 350 మందికి పైగా పని చేస్తున్నారని మెగా, గజా, చల్లా కంపెనీలలో పని చేసున్న కార్మికులకు కనీస వేతనాలు కూడాఅమలు కావడంలేదని వారు ఆరోపించారు. నెలకు కేవలం 9500 ఇచ్చి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. కార్మికుల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని గంటలు పెంచి 12 నుంచి15 గంటలవరకుపని చేయించుకుంటున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాం డ్ చేశారు.ప్రమాద బీమా 50 లక్షలు ఇవ్వాలని,కార్మికులకు గుర్తింపు కార్డు లు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్ర మంలో మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా (సీఐటీయు అనుబంధం) అధ్యక్షులు సత్యనారాయణ, మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామన్ గౌడ్,నాయకులు బీసన్న, కురుమయ్య, జానకి రామ్, నవీన్, రమేష్, శివ, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో 8మందికి జరిమాన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 24, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన ఎనిమిది మంది పట్టుబడ్డారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా జడ్జి నిర్మల ఇద్దరికి రూ.4000, మరో ఇద్దరికి రూ.3000, ఒకిరికి రూ.2500, మరో ఇద్దరికి రూ.2000 చొప్పున మొత్తం రూ.22500 జరిమానా విధిం చారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీ సులకు సహకరించాలని సూచించారు.

## మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు సన్మానం

**అడ్డాకుల,జూలై24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొన్నకల్ ఉన్నత పాఠ శాలలో క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో 2022-23 సం. ఆయా పాఠశాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు రూ.1116 నగదు క్లాస్‌మెంట్ క్లబ్‌వ్య వస్థాపకులు వాస రాఘవేందర్ సహకారంతో 8 మంది విద్యార్థులకు నగదు బహుమతి అందజేసి , మెడల్స్‌తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండ ల ఎంఈవో నాగయ్య, ఎంపీపీ నాగార్జునరెడ్డి, సర్పంచ్ కల్పన విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు శ్రీకాంత్, గోపాల్ పాల్గొన్నారు.